TG/TEL/25/A3731

# నిజం

—దృష్టి తెలుగు న్యూస్—

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం —దృష్టి తెలుగు న్యూస్—

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-100 | పేజీలు:-4 | బుధవారం 18-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

- ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు.



ఇరాన్ దేశం తన సైనిక బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి మీడియా మానిప్యులేషన్, కృత్రిమ మేధ ను ఒక ఆయుధంగా వాడుకుంటోందని మిగతా 2లో

## పిల్లలను చంపే నేరస్థున్ని లేపేస్తాం: ఇరాన్

- ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



టెహ్రాన్: ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఉనికిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆయన ప్రాణాలతో ఉన్నారా, లేరా? ఉంటే ఎందుకు బయిటకి రావడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరాన్ కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన గవర్నర్ హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు.



హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు అని ఆయన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రజాకేంద్రీకృత పాలన ప్రభుత్వం విధానమని అన్నారు. మిగతా 2లో

- చిన్నారులకు రంజాన్ కానుకలు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అజహరుద్దీన్. చిత్రంలో మంత్రి పొంగులేటి
- సంక్షేమ పథకాల్లో మైనారిటీలకు సింహభాగం.. వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.
- హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
- “ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం” అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు.

## ఇది మీ ప్రభుత్వం, నేను
# మీ సోదరుడిని

### ఐకమత్యమే అభివృద్ధికి ఇంధనం: సీఎం రేవంత్

### తెలంగాణలో గంగా-జమునా తెహజీబ్ వర్ధిల్లుతోంది



ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మిగతా 2లో

## “బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు”



- మోడీ, అమిత్‌షా కోసం పనిచేస్తా!
- ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు.
- హైదరాబాద్‌లోని అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.
- బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత ఇళ్లు, పాత స్నేహితులు ఎప్పుడైనా వెళ్లొచ్చు, ఎప్పుడైనా రావొచ్చని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని మిగతా 2లో

## ఎల్‌పీజీ సంక్షోభంపై
# కేంద్రం అబద్ధాలు చెబుతోంది

### ఎల్‌పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ

- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజం
- ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది.



న్యూఢిల్లీ: ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది. ఒకవైపు ఎల్‌పీజీ కొరతలేదని ప్రభుత్వం మిగతా 2లో

## దేశంలో వంటగ్యాస్,
# పెట్రోల్, డీజిల్ కొరత లేదు

### పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాం

- వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.
- గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో న్నాయని వెల్లడించింది.
- అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది.



వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మిగతా 2లో

## ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు.



- తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో వార్తల్లో నిలిచే మల్లారెడ్డి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు.
- ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు.

తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో వార్తల్లో నిలిచే మల్లారెడ్డి మరోసారి మిగతా 2లో

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



- అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణపై అసంతృప్తి
- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన చిట్‌చాట్ చేస్తూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు.
- ఈ నెల 30వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో మూడు పండుగలు, రెండు ఆదివారాలు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు.
- “ఐదు రోజులు సెలవులకే పోతే, సభ ఐదారు రోజులు కూడా నడవని పరిస్థితి ఉంది. అందుకే ఈ నెల 31 వరకు అసెంబ్లీని పొడిగించాలని డిమాండ్ చేశాం.

## ఆదివారం కూడా సభ పెట్టండి..
# చర్చకు మేం రెడీ

### సెలవులకే సరిపోతుంది.. సభ ఎప్పుడు నడుస్తుంది?

### 19 అంశాలపై చర్చ జరగాల్సిందే!

“ఐదు రోజులు సెలవులకే పోతే, సభ ఐదారు రోజులు కూడా నడవని పరిస్థితి ఉంది. అందుకే ఈ నెల 31 వరకు అసెంబ్లీని పొడిగించాలని డిమాండ్ చేశాం. అవసరమైతే ఆదివారం కూడా సభ పెట్టండి.. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు” అని స్పష్టం చేశారు.



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మిగతా 2లో

## సినీ నటులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలి!



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- సినీ పరిశ్రమలో డ్రగ్స్ సమస్య పెరుగుతోందని, దీనిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.
- సినీ నటులు తప్పనిసరిగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్న తర్వాతే వారి సినిమాలను విడుదల చేయాలని సూచించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ సమస్య పెరుగుతోందని, మిగతా 2లో

## ఇరాన్ అబద్ధపు ప్రచారానికి AIని వాడుతోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఇరాన్ సైన్యం క్షేత్రస్థాయిలో దెబ్బతింటున్నప్పటికీ, తప్పుడు సమాచారాన్ని సృష్టించడంలో మాత్రం ఆరితేరిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా సముద్రంలో అమెరికా నౌకలపై దాడులు చేస్తున్నట్టు చూపిస్తున్న "కామికేజ్ బోట్లు" అసలు ఉనికిలోనే లేవని, అవన్నీ కేవలం ప్రపంచాన్ని నమ్మించడానికి సృష్టించిన భ్రమలని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమెరికాకు చెందిన విమానాలు, నౌకలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని అమెరికా రక్షణ వ్యవస్థలు సురక్షితంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక యుద్ధనౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్' సముద్రంలో మంటల్లో చిక్కుకున్నట్లు వస్తున్న దృశ్యాలు కేవలం ఏఐ సృష్టించిన "ఫేక్ న్యూస్" అని ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలపై 'దేశద్రోహం' కింద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ఛైర్మన్ బ్రెండన్ కార్ ఇప్పటికే కొన్ని మీడియా సంస్థల లైసెన్స్‌లను సమీక్షించే పనిలో ఉన్నారని ఆయన వెల్లడించారు. ప్రజల సొమ్ముతో నడిచే ఎయిర్ వేవ్స్‌ను వాడుకుంటూ దేశానికి వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలకు గట్టి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## పిల్లలను చంపే నేరస్థుని లేపేస్తాం: ఇరాన్

బెంజమిన్ నెతన్యాహు బ్రతికే ఉంటే ఎట్టిపరిస్థితుల్లో ఆయనను చంపి తీరుతామని హెచ్చరించింది. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రస్తుతం నెతన్యాహు క్షేమంగా ఉన్నారా లేరా అనుమానాలు తీవ్రతరమవుతున్నాయి. ఇటీవలే ఆయన ప్రసంగంతో ఒక వీడియో వచ్చినా అది ఏఐ జనరేటెడ్ వీడియో అంటూ పలువురు కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ ప్రకటనలో " పిల్లలను చంపిన నేరస్థుడు బతికి ఉన్నాడో లేదో తెలియదు ఒక వేళ బతికి ఉంటే మేము పూర్తి శక్తితో అతనిని వెంటాడి చంపేస్తాము" అని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపారు. అయితే అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభంలో ఇరాన్‌లోని ఓ బాలికల పాఠశాలపై దాడి చేశాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 180 కిపైగా అభం శుభం తెలియని పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కాగా ఈ దాడి అనుకోకుండా జరిగిందని అమెరికా చెబుతుండగా తెలిసే చేశారని ఇరాన్ అంటుంది. ఈ నేపథ్యంలోనే నెతన్యాహుని పిల్లలను చంపే నేరస్థుడు అని ఇరాన్ పిలుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనీని అంతం చేసిన ఇజ్రాయెల్ తదుపరి ఆ బాధ్యతలు స్వీకరించిన మొజ్తాబా ఖమేనీపైన దాడి చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల అధినేతలను లేపేస్తాం అని పరస్పరం హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా ఇప్పటి వరకూ ఈ యుద్ధంలో దాదాపు రెండువేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

## "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు"

అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి పార్టీ నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ, బీజేపీ తనకు ఇంటిలాంటిదని పేర్కొన్నారు. "బీజేపీ నా ఇల్లు. పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్‌లా ఎప్పుడైనా రావొచ్చు, వెళ్లొచ్చు" అంటూ వ్యాఖ్యానించారు. పార్టీతో తన అనుబంధం కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అలాగే యోగి ఆదిత్యనాథ్ కోసం తాను పని చేస్తానని రాజాసింగ్ తెలిపారు. దేశ అభివృద్ధి కోసం వారు చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు ఇస్తానని చెప్పారు. బీజేపీ విధానాలు, సిద్ధాంతాల పట్ల తనకు గౌరవం ఉందని కూడా రాజాసింగ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన మాటలపై రాజకీయ వర్గాల్లో వివిధ రకాల వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు.

హాట్ టాపిక్‌గా మారారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు. "నా వయసు ప్రస్తుతం 73 ఏళ్లు.. ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు. మునిగిపోయే పడవలో ఎవరైనా ఎక్కుతారా? కాంగ్రెస్ పార్టీ ఒక మునిగిపోయే నావ లాంటిది. సీఎం రేవంత్ రెడ్డి 11 ఏళ్లు కాదు, 50 ఏళ్లు సీఎంగా ఉంటామన్నా ఆ పార్టీ మునిగిపోయే పడవే" అంటూ ఆ పార్టీలో చేరికను కొట్టిపారేశారు. ఇటీవల తన పెళ్లి రోజు వేడుకలకు ఆహ్వానించేందుకే రేవంత్ రెడ్డిని కలిశానని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆమె ప్రధాని మోదీ నాయకత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను ప్రశంసించడంతో పాటు, హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలన్న బీజేపీ డిమాండ్‌ను సమర్థించారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబం కాంగ్రెస్ వైపు కాకుండా బీజేపీ వైపు చూస్తోందా? అనే కొత్త చర్చ మొదలైంది. గతంలో ఆమె బీజేపీ అగ్రనేత బండి సంజయ్‌ను కలవడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.

## సినీ నటులు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవాలి!



దీనిని నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సినీ నటులు తప్పనిసరిగా డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్న తర్వాతే వారి సినిమాలను విడుదల చేయాలని సూచించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ మూలాలు సినీ ఇండస్ట్రీలోనే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. అందుకే సినీ నటులు డ్రగ్స్ పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరు డ్రగ్స్ టెస్ట్‌కు నిరాకరిస్తే వారి సినిమాల విడుదలను నిలిపివేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేస్తే డ్రగ్స్ వినియోగంపై నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ఇక ప్రజాప్రతినిధుల విషయంలో కూడా కఠిన నిబంధనలు ఉండాలని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు సహా ప్రజాప్రతినిధులు ప్రతి 90 రోజులకు ఒకసారి తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు. టెస్ట్ చేయించుకోవడానికి ఎవరు నిరాకరిస్తే వారికి చట్టసభల్లోకి అనుమతి ఇవ్వకూడదని అన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. సమాజంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అనిరుధ్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి, అందులో ఆయనతో పాటు ఏపీకి చెందిన ఓ ఎంపీకి కూడా డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేడు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే మహమ్మారి మూలాలు ఎక్కువగా సినిమా పరిశ్రమలోనే కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అందుకే సినిమాల విడుదలకు ముందే నటీనటులందరికీ డ్రగ్స్ టెస్టులు నిర్వహించాలని, అందులో క్లీన్‌గా ఉంటేనే వారి సినిమాలను థియేటర్లలోకి అనుమతించాలని సంచలన ప్రతిపాదన చేశారు. కేవలం సినీ రంగమే కాదు, ప్రజాప్రతినిధులు కూడా సమాజానికి ఆదర్శంగా ఉండాలని... ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవడానికి నిరాకరించే ఏ ప్రజాప్రతినిధినైనా సరే అసెంబ్లీలోకి అడుగుపెట్టనివ్వకూడదని అన్నారు.

## పేదల ఇళ్ల కూల్చివేతపై అసెంబ్లీలో చర్చించాలి



అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, ప్రస్తుతం బీజేపీ యే ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. అసెంబ్లీలో రైతుల సమస్యలు, రైతు భరోసా ఎగ్గొట్టిన అంశం, ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి వెల్లడించారు. గుజరాత్ లో సబర్మతి నది అభివృద్ధికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తే.. తెలంగాణలో మూసీ పునరుద్ధరణ పేరుతో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు. శాసనసభలో రేవంత్ సర్కారుపై పోరాటంలో బీఆర్ఎస్ వెనుకబడిందని, బీజేపీయే ప్రజల పక్షాన నిలబడుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. "మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రి పదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. క్రీడాకారులైన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల బహుమతి అందించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా, ఉద్యోగావకాశాలకు బాటలు వేశారని గుర్తుచేశారుఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ గడ్డపై గంగా--జమునా తెహజీబ్ వర్ధిల్లుతోందని, అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటమే రాష్ట్ర అభివృద్ధికి అసలైన ఇంధనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో మతపరమైన విభజనలకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ అశాంతి నెలకొన్నా, మన రాష్ట్రంలో మాత్రం మత సామరస్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మైనారిటీల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయంగా, పరిపాలనలో పెద్దపీట వేస్తున్నామని సీఎం చెప్పారు. ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడిన మహమ్మద్ అజహరుద్దీన్‌ను మైనారిటీ శాఖ మంత్రిగా నియమించుకున్నామని, అదనంగా 8 మంది మైనారిటీ నేతలకు వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లుగా అవకాశం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. దివంగత వైఎస్సార్ హయాంలో ముస్లిం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నేత షబ్బీర్ అలీ సేవలను గుర్తిస్తూ ఆయనను ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా నియమించుకున్నామని తెలిపారు. ఆ 4 శాతం రిజర్వేషన్ల వల్లే వేలాది మంది ముస్లిం యువకులు డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటిన క్రికెటర్ సిరాజ్, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌లను డీఎస్పీలుగా నియమించడమే కాకుండా, వారికి భారీగా ఆర్థిక సాయం అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. రంజాన్ కేవలం పండుగ మాత్రమే కాదు.. అది క్రమశిక్షణ, ఆత్మశుద్ధి మానవతా విలువలను గుర్తు చేసే పవిత్ర మాసం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక నెల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, తోటి వారికి సహాయం చేయడమే ఈ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకంలో మైనారిటీలకు సింహభాగం దక్కేలా చూస్తున్నామని, తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని, మీ దువా (ప్రార్థనలు) రాష్ట్రానికి రక్షణ కవచంలా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజహరుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, రాజ్యసభ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వేలాది మంది మైనారిటీ సోదరులు పాల్గొన్నారు. ఆయన చిట్‌చాట్ చేస్తూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తగిన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం పారిపోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ఈ నెల 30వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఇందులో మూడు పండుగలు, రెండు ఆదివారాలు ఉన్నాయని హరీష్ రావు గుర్తు చేశారు. తాను ముందుకొచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు. అలాగే స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అక్కడ ఉన్న చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు. కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం. కానీ, నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# ఆదివారం కూడా సభ పెట్టండి.. చర్చకు మేం రెడీ

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణకు రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహంపై మేం అనేక సార్లు గళమెత్తామన్నారు. బ్యాక్ డేట్ వేసి ఉత్తరాలు రిలీజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇవాళ అసెంబ్లీ మీడియా హాల్ వద్ద మాట్లాడిన ఆయన.. గోదావరి జలాల్లో ఏపీ దోపిడీకి సిద్ధమవుతోందని తెలంగాణకు శాశ్వతంగా నష్టం చేసేలా సీడబ్ల్యూసీ చర్యలు ఉన్నాయన్నారు. జనవరి 30న జరిగిన సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మీటింగ్ మినిట్స్ పై ప్రభుత్వం స్పందించకండా నిద్రపోతోందని ఆరోపించారు. రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీనే జరగలేదని ఈ మినిట్స్ లో చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి అండ చూసుకునే ఏపీ రెచ్చిపోతందనిరాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన విషయంలో సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తామని ప్రకటించారు. మూసీ ప్రాజెక్టుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ లోన్ మంజూరు చేసిందని సీఎం సభలో చెప్పారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి డీపీఆర్ రాలేదని, లోన్ మంజూరు చేయలేదని ఆ బ్యాంకు స్టేట్‌మెంట్ ఇచ్చిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇక డ్రగ్స్ కేసుతో కేటీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని, డ్రగ్స్ సంస్కృతికి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు మీతో కలిసి వస్తారా.. అని ప్రశ్నించగా, తాము ఇవాళ అసెంబ్లీకి గులాబీ టీ-షర్టులు ధరించి వెళ్తున్నామని అన్నారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి సభకు వెళ్తున్నామని, దమ్ముంటే తాము పార్టీ మారలేదని చెబుతున్న వారంతా అక్కడి రావాలని హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ (రాజూఘునెవతీ ఠాతీుయిఃఃీ ఖబఖెఠీ) నిష్పక్షపాతంగా వ్యవహరించాలని హరీశ్ రావు కోరారు. సభలో ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తమకు తగిన సమయం ఇవ్వడం లేదని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. రైతు భరోసా ఇప్పటికే మూడు విడతలుగా బాకీ ఉందని తెలిపారు. బీఆర్ఎస్ (దీ=ా) ఒత్తిడి చేయడం వల్లే రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వ పెద్దల నుంచి అధికారిక ప్రకటనలు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెట్టి తీరుతామని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఏటా బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల చొప్పున 5 ఏళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని రేవంత్‌రెడ్డి చెప్పి మాట తప్పారని.. బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల బీసీ వర్గాల ప్రజల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లు, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హరీశ్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. బీసీ సంక్షేమం మాటల్లోనే తప్ప పనుల్లో కనిపించడం లేదని.. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోస పోయారని.. వారంతా ఇప్పుడు తిరగబడే కాలం వచ్చిందని హెచ్చరి ంచారు. అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగడుతానని చెప్పారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్‌కు అతిగతి లేకుండా పోయిందన్నారు.

# ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్దాలు చెబుతోంది

చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనగా కరంగా ఉందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు (ఎల్ఓపి) మల్లికార్జున్ ఖర్గే, జె.పి. నడ్డా మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది. జీరో అవర్ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, గల్ఫ్ యుద్ధం మరియు హార్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఎల్‌పిజి సరఫరాపై ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ కేంద్రంపై మండిపడింది. రాజ్యసభలో ఎల్‌పిజి సంక్షోభ అంశాన్ని లేవనెత్తిన మల్లికార్జున్ ఖర్గే సిలిండర్ల ప్యానిక్ బుకింగ్‌పై ఖర్గే విమర్శలు గుప్పించారు. ఎల్‌పిజి సమస్య మధ్యతరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు , వాణిజ్య వినియోగ దారులను ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, ఎల్‌పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ఎల్‌పిజి కొరత లేదని లోక్‌సభలో ప్రకటించిన వైనాన్నిఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్న వాదనలు తప్పు అని వాస్తవాలు రుజువు చేస్తున్నామని మండిపడ్డారు. హార్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని ఖర్గే ఆరోపించడంతో జీరో అవర్ సమయంలో ఘర్షణ చెలరేగింది. దేశవ్యాప్తంగా ఎల్‌పిజి సిలిండర్ల తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని ఖర్గే అన్నారు. మధ్యతరగతి , పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సి వచ్చిందని, ఎల్‌పిజి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో 60 శాతం ఎల్‌పిజి దిగుమతి అవుతుందని, ఇందులో 90 శాతం సరఫరా హార్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుంద న్నారు. ప్రపంచ చమురు సంక్షోభానికి దారితీసే కీలకమైన సముద్ర మార్గం ఇది అని అన్నారు. ఎల్‌పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈపరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు. అలాగే సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 - 25 రోజులకు పెంచారు, ఇది, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రభుత్వ పేలవమైన ప్రణాళిక నిదర్శనమని, ఇది విదేశాంగ విధానంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుదని ఖర్గే మండిపడ్డారు. ప్రణాళిక లేకపోవడం పై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి దేశంలో ఎల్‌పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. ఖర్గే విమర్శలతో సభలో వేడి రాజుకుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నడ్డా కూడా స్పందించారు.

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు

గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో న్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో చొరబాటుదార్లను కాపాడేందుకే తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపడ్డారు. చొరబాటుదార్ల కారణంగా రాష్ట్రంలో చాలాప్రాంతాల్లో జనాభా సమతూకంలో విపరీతమైన మార్పులు వచ్చాయని ఆందోళన వ్యక్తంచేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే బెంగాలీ హిందువులను మైనార్టీ లుగా మార్చేసిందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో లబ్ధి కోసం చొరబాట్లను ప్రోత్సహించిందని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. రూ.18,680 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. రెండు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఓడరేవుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోల్‌కతాలో బహిరంగ సభకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నిర్వహించిన పరివర్తన్ యాత్ర ముగింపు సందర్భంగా ఈ సభ నిర్వహించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలపై దాడి చేసిందని ఆరోపించారు. ఈ అరాచక ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రాజకీయ మార్పు తీసుకురావాలని ప్రజలకు సూచించారు బెంగాల్ ఆత్మను కాపాడేందుకు, కట్ మనీ సంస్కృతిని అంతం చేసేందుకు, భయం నుంచి విముక్తి కోసం ఈ ఎన్నికలు జరగబోతున్నాయని స్పష్టంచేశారు. రాష్ట్ర భవిష్యత్తు విషయంలో ఈ ఎన్నికలు నిర్ణయాత్మక పోరాటమని అభివర్ణించారు. బెంగాల్‌లో జంగిల్ రాజ్ అంతం కాక తప్పదన్నారు. ఎస్ఐఆర్‌తో ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదార్ల పేర్లుతొలగిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. మృతి చెందినవారి పేర్లు కూడా తొలగించకూడదా? అని నిలదీశారు. తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఇన్నాళ్లూ ప్రజలను భయపెట్టారని, ఇక ఆ గూండాలే భయపడే రోజులు వచ్చాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం

విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుందని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్‌ను అనుసరిస్తున్నామని అన్నారు. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. జీహెచ్ఎంసీని ఇటీవల మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించినట్లు తెలిపారు. బయో ఆసియా సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ.1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ గమ్యస్థానంగా కొనసాగుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఈ రంగంలో 9.39 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో రూ.8,744 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చామని వెల్లడించారు. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కొత్తగా తమ ప్రభుత్వం 15.12 లక్షల రేషన్ కార్డులు ఇచ్చిందని, 3.38 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయని అన్నారు. స్వయం సహాయక బృందాలకు లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈగల్ ప్రత్యేక సంస్థ ద్వారా డ్రగ్ సమస్యలను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియామక బోర్డులను సంస్కరించినట్లు తెలిపారు. 67,763 మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ శాసనసభ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అసెంబ్లీ ఆవరణలో వైభవంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రముఖులు పాల్గొన్నారు. అంతకుముందు, అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. అస్సాంలోని సిల్చార్ వేదికగా శనివారం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కొన్ని అంతర్జాతీయ శక్తుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక కీలుబొమ్మగా మారుతోందని ప్రధాని ఆరోపించారు. 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది.

# కూకట్‌పల్లిలో అర్ధరాత్రి భారీ దారి దోపిడీ

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 17:** కళ్ళలో కారం కొట్టి కోటి రూపాయలు ఎత్తుకుపోయిన దొంగలు బహదూర్‌పురాకు చెందిన కుస్రు, అజీముద్దీన్ సోమవారం రాత్రి డబ్బుతో బైకుపై వెళ్తుండగా, వారిని అడ్డుకుని కళ్లల్లో కారం కొట్టి, రూ.కోటి నగదు దోచుకుని పారిపోయిన దుండగులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి

ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 17:** మంగళవారం స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఇంద్రానగర్లో పాదయాత్ర నిర్వహించారు .ఇటీవల ముఖ్యమంత్రి కూకట్పల్లి వచ్చిన సందర్భంలో ఇక్కడ సమస్యలపై స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రమేష్ బస్తీలో పాదయాత్ర చేపట్టారు .ఇక్కడ డ్రైనేజీ లైన్ త్రాగునీరు రహదారులు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి కొత్తగా విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని స్థానికులు రమేష్ కి విన్నవించారు. డ్రైనేజీ పైప్లైన్ కోసం గతంలోనే అనుమతులు లభించాయని అయితే ఈ పనులను మధ్యలో ఆపివేయడం జరిగిందని వివరించారు .దీనిపై ఆయన స్పందిస్తూ అనుమతులు ఉన్నంతవరకు పనులను వెంటనే పూర్తి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు .కాగా ఈబస్తీ తో పాటు ఐడిపిఎల్ కు చెందిన స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకున్నారని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు .దీనిపై ఆయన స్పందిస్తూ ఐపీఎల్ భూములు కబ్జాపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టిందన్నారు విచారణ పూర్తయి నివేదిక రాగానే కబ్జాలో ఎవరున్నా ఎంతటి వారైనా పార్టీలకతీతంగా కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కబ్జా స్థలాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్ ,సోను ,పులి శివ గౌడ్, మధు, నరేందర్ ,తిరుపతయ్య ,సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు ,బి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 17:** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనేది సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు మహిళలకు అర్హత ఉంటుందని తెలిపింది.

## కూకట్పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమి కి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 17:** మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్పల్లి రామాలయంలో రాబోయే శ్రీరామనవమికి సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ...ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రికల్ శాంతిభద్రతలు అధికారులు పరస్పరం కోఆర్డినేషన్ చేసుకుని ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ...రాబోయే భక్తులకు మంచినీరు సౌకర్యం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే శాంతిభద్రతల విషయంలో అనుక్షణం కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. భక్తులు కూడా అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన మార్గంలో వెళ్లాలని కోరారు.. దీనికి అనుగుణంగానే ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు నిర్మించాలని.. అన్నదానం దగ్గర ఎటువంటి ఇబ్బంది జరగకుండా స్టాల్స్ ఎక్కువ ఏర్పాట్లు చేయాలని సమీక్షలో ఆలయ అధికారులకు సూచించడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ,వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ ,శాంతిభద్రతలు,ట్రాఫిక్, మొదలగు అన్ని విభాగాల అధికారులు.. మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ ,మాధవరం రోజా దేవి రంగారావు ,మాజీ చైర్మన్ తులసిరావు, సూర్యారావు, ఆనందరావు అశోక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనంలో రీల్స్ పిచ్చి రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతోంది



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 17**: వ్యూస్ కోసం కొందరు ప్రాణాలను పణంగా పెడుతున్నారు. తాజాగా దిల్లీలో (ఐవశ్రీష్ట్రఱ) అలాంటి ఘటనే చోటుచేసుకుంది. తుపాకీతో స్టంట్ చేయబోయి ఓ యువకుడు మృతి చెందాడు. లోడ్ చేసిన గన్తో రీల్ చేస్తుండగా.. అది పేలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. మృతుడిని తూర్పు దిల్లీకి చెందిన పవన్గా గుర్తించారు. పవన్ ఈ రీల్ చేస్తుండగా పక్కనున్న స్నేహితుడు దాన్ని రికార్డ్ చేశాడు. బటన్ ఎలా నొక్కాలో మిత్రుడు చెబుతుంటే.. పవన్ తుపాకీని లోడ్ చేశాడు. ఆ తర్వాత గన్ ను ఛాతీకి గురిపెట్టుకొని కెమెరా వైపు చూసి నవ్వాడు. వీడియో రికార్డు చేస్తున్న వ్యక్తి 'కాల్చొద్దు అన్నా..' అని చెప్పినప్పటికీ.. పవన్ కంగారులో ట్రిగ్గర్ నొక్కేశాడు. దీంతో బుల్లెట్ గుండెల్లోకి దూసుకెళ్లి.. ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ తుపాకీ వీడియో రికార్డు చేసిన పవన్ స్నేహితుడిదేనని పోలీసులు తెలిపారు. దానికి లైసెన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# విశాఖకు సెమీ రింగ్ రోడ్ !



**నిజం న్యూస్ విశాఖపట్నం, మార్చి 17:** విశాఖపట్నం అంతర్జాతీయ నగరంగా ఎదిగేందుకు ఏపీ ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాంబిల్లి నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేషనల్ బేస్ -- చీపూరుపల్లి వరకు సుమారు 70 కిలోమీటర్ల మేర సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రహదారి భోగాపురం, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం గుండా రాంబిల్లిని కలుపుతుంది. విశాఖ మహానగర రద్దీని తగ్గించడంతో పాటు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది ఒక మలుపుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టు కేవలం రవాణా సౌకర్యానికే పరిమితం కాకుండా, విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేయనుంది. భోగాపురం విమానాశ్రయం నుండి రాంబిల్లిలోని రక్షణ, పారిశ్రామిక కేంద్రాలకు వేగవంతమైన కనెక్టివిటీ లభించడం వల్ల లాజిస్టిక్స్ రంగం పుంజుకుంటుంది. ఐటీ సెంటర్లు, ఫార్మా సిటీ , పోర్ట్ ఆధారిత పరిశ్రమలకు ఈ సెమీ రింగ్ రోడ్డు వెన్నెముకగా నిలవనుంది. దీనివల్ల విశాఖ నగరం లోపలికి భారీ వాహనాల రాక తగ్గి, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# బిల్లులు చెల్లించి చిన్న పత్రికలను ఆదుకోండి

ఆర్థిక మంత్రికి టీయుడబ్ల్యూజే వినతి



**నిజం న్యూస్ హైదరాబాద్ మార్చి 17:** చిన్న, మధ్యతరగతి పత్రికలకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ కోరారు. మంగళవారం రోజు శాసన సభలోని ఛాంబర్ లో టీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. దాదాపు రెండేళ్లుగా చిన్న, మధ్యతరగతి పత్రికలకు బిల్లులు చెల్లించక పోవడంతో పడరాని తిప్పలు పడుతున్నారని, కనీసం కుటుంబంతో ఆనందంగా పండగ కూడా జరుపుకోలేని పరిస్థితిని అనుభవిస్తున్నారని విరాహత్ అలీ మంత్రి దృష్టికి తెచ్చారు. ఒక్క పెద్ద పత్రికకు చెల్లించే బిల్లుతో, వందలాది చిన్న, మధ్యతరగతి పత్రికలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల ఫైలును వెంటనే క్లియర్ చేయాలని ఆయన కోరగా, భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని కిరణ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి బాలిక కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి టీకాను

వేయించుకుని ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరిన ..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్

**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, మార్చి 17:** కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అందులో భాగంగా గత నెల 28 నుండి బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా 14 నుండి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ప్రతి బాలికకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా హెచ్.పి.వి టీకాను అందజేస్తుంది, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి, మన ప్రధాని నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలుపుతూ శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలికలకు ,మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది, బాలికలకు కూడా సుకన్య సమృద్ధి యోజన, భేటీ బచావో, భేటీ పడావో, ఉడాన్ స్కాలర్ షిప్ స్కీమ్, ఇవే కాక మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పీఎం మాతృ వందన యోజన, ముద్ర యోజన, స్టాండ్ అప్ ఇండియా నుండి లోన్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడేందుకు 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు 28 ఫీవఎ నుండి ఒక డోస్ కు 4000 ఖర్చు అయ్యే న్టూం టీకాలు ఉచితంగా అందజేస్తుందని, మన తెలంగాణ లో 3,50,000 మందికి ఈ న్టూం టీకాలు పంపిణీ చేయాలనే లక్ష్యంగా ప్రారంభించగా, మొదటి దశలో 1,45,000 వేల టీకాలు పంపిణీ చేస్తున్నారని, చాలా మందికి సరైన అవగాహన లేక చాలా తక్కువ సంఖ్యలో టీకా వేయించుకుంటున్నారని, మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 14 నుండి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి బాలికకు వాళ్ళ తల్లిదండ్రులు కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తున్న ఈ హెచ్.పి.వి టీకాను వేయించుకుని ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్, జితేందర్, రమేష్, గోపాల్ రావు, రామ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్,లక్ష్మణ్, రవి, విష్ణు దత్తు, పద్మ, మేరీ, విజయలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంక్ సేవలపై విద్యార్థులకు అవగాహన

**జూలూరుపాడు మార్చి 17 (నిజం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ కు తీసుకువచ్చి బ్యాంక్ లు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బి ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంకులు అందిస్తున్న సేవలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులకు బ్యాంక్ లు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి బ్యాంక్ అకౌంట్ల గురించి, బ్యాంక్ లు అందిస్తున్న సేవల గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల నుంచి విదేశాల్లో చదువుకునే ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు వివిధ రకాల రుణాలు, ఇతర సేవలను బ్యాంక్ లు అందిస్తున్నాయన్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం ప్రతి ఒక్కరికి అరచేతిలోనే బ్యాంక్ సేవలు లభ్యమవుతున్నాయని ఇలాంటి సేవల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సైబర్ నేరాల భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంక్ అధికారి కూడా ఖాతాదారుల వ్యక్తి గత వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, మొబైల్ ఓటీపీ లను అడగరని డబ్బులు కాజేసేందుకు గుర్తుతెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు, మెసేజ్ లకు స్పందించవద్దని ఆయన సూచించారు.




# ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బడ్జెట్లో రూ.10వేల కోట్లు కేటాయించాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**వరంగల్ అర్బన్ ప్రతినిధి మార్చి 17 (నిజం న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్, పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ ల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో డిగ్రీ విద్యార్థుల ఫీజు బకాయిలను బడ్జెట్లో ప్రవేశపెట్టి తక్షణమే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ కోసం కనీసం రూ. 10వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన హామీలు అమలు కాలేదని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు కొనసాగించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఫీజు రియంబర్స్మెంట్ నిధులు కేటాయించకపోతే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఫీజు రెయిన్బర్స్మెంట్ మెంట్ పథకాన్ని రద్దు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొనగాని రవీందర్, మోర్తాల రాంరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, మండల కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, శీరంశెట్టి రాజేందర్ పెరక బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుంటుక రాజ్కుమార్, కందికొండ సురేష్, తడిగొప్పుల ప్రవీణ్, బొల్ల రవీందర్, కొప్పుల శేషు, ఆకుల కిషోర్, రమేష్,, శ్రీనివాస్, శేఖర్ బిక్షపతి, రవికుమార్ లతోపాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేత్ర దానం తో ఇద్దరు అంధులకు చూపు అవయవ దానము పై అవగాహన




**హనుమకొండ మార్చి 17 (నిజం న్యూస్):** బాలసముద్రం సంకేపల్లి రాజమల్లారెడ్డి విశ్రాంత సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మార్చి,6,2026 రోజున అనారోగ్యం తో మరణించగా , కుమారులు డాక్టర్ వెంకట్రామిరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల సహకారముతో " తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో " ఆ రోజున నేత్రదానం చేయనైనది. మంగళవారం రోజు వారి ఇంటి యందు దశదిన కర్మ కార్యక్రమం అనంతరం, అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, నేత్ర దాత రాజ మల్లారెడ్డి కి నివాళులర్పించి, వారి ఆత్మ శాంతికై సబికులతో మౌనం పాటించి, జోహార్లు అర్పించానైనది, వారి నేత్రదానముతో ఇద్దరి అందులకు చూపు,నేత్ర వైద్య విద్యకు తోడ్పాటు జరిగినది, కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి అభినందన పత్రం ఇవ్వనైనది.వచ్చిన బంధుమిత్రులకు నేత్ర శరీర అవయవ దానం పై అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మరణానంతరం నేత్ర దానం చేస్తే ఇద్దరి అందులకు చూపునివ్వడం మరియు నేత్ర వైద్య విద్యకు తోడ్పడిన వారం అయితామని, నేత్రదానం మహాదానం, ఇది అందరి సామాజిక బాధ్యత అని అన్నారు. వివరాలకు 8790538706,9490133650 సెల్ నంబర్స్ ను సంప్రదించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మునిగాలా పద్మ,వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు, మహిళా అధ్యక్షురాలు భారతి కూరాకుల ,ప్రధాన కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి,రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు కడారి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అసభ్యకర వ్యాఖ్య పోస్ట్ చేసిన నిందితుడిని అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**నిజం న్యూస్ సైబరాబాద్, మార్చి 17:** సోషల్ మీడియా వేదికగా అభ్యంతరకరమైన మరియు అసభ్యకరమైన వ్యాఖ్యను పోస్ట్ చేసిన ఒక కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. దర్యాప్తు క్రమంలో, ఆ అభ్యంతరకర కంటెంట్‌ను పోస్ట్ చేయడానికి బాధ్యుడైన నిందితుడిని గుర్తించి, అరెస్టు చేశారు.

**కేసు వివరాలు:** నిందితుడిని సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కోటిపల్లి వెంకన్నగా గుర్తించారు. తన ఖాళీ సమయంలో, అతను తరచుగా ఇన్‌స్టాగ్రామ్‌లో 'రీల్స్' (తీవశ్రీం) చూస్తుండేవాడు. ఇటీవల, ఇన్‌స్టాగ్రామ్‌ను బ్రౌజ్ చేస్తున్నప్పుడు, 'సాక్షి న్యూస్' పేజీ పోస్ట్ చేసిన నటి రేణు దేశాయ్‌కి సంబంధించిన ఒక రీల్‌ను నిందితుడు చూశాడు. ఆ రీల్ చూసిన తర్వాత, నిందితుడు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ఒక అసభ్యకరమైన మరియు అభ్యంతరకరమైన వ్యాఖ్యను పోస్ట్ చేశాడు. 17.03.2026న, నిందితుడు మాదాపూర్‌లో ఉన్న సమయంలో, సైబర్ క్రైమ్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు; అరెస్టుకు గల కారణాలను అతనికి తెలియజేసి, గాచిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణ సమయంలో, నిందితుడు తాను సదరు వ్యాఖ్యను పోస్ట్ చేయడానికి ఉపయోగించిన తన ఎఐజశీ మొబైల్ ఫోన్‌ను పోలీసులకు అందజేశాడు.


**ప్రజలకు సూచనలు:** సోషల్ మీడియా వినియోగదారులు ఆన్‌లైన్‌లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పాటించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే లేదా అభ్యంతరకరమైన వ్యాఖ్యలను పోస్ట్ చేయకుండా ఉండాలని సూచించడమైనది. సోషల్ మీడియా వేదికలపై అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేయడం చట్టంలోని సంబంధిత నిబంధనల కింద న్యాయపరమైన చర్యలకు దారితీయవచ్చు. పౌరులు డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, ఏవైనా సైబర్ నేరాలు జరిగితే.



# ఈ డేట్ వెనుక అసలు కారణమిదే..



గత వారం రావాల్సిన 'అఖండ 2' విడుదల ఆగిపోవడంతో నందమూరి అభిమానులు ఎంత నిరాశకు గురయ్యారో అందరికీ తెలిసిందే. సరిగ్గా ప్రీమియర్స్ పడాల్సిన టైమ్ లో బ్రేక్ పడటంతో ఆ హైప్ మొత్తం ఒక్కసారిగా చల్లబడినట్లయింది. అయితే ఇప్పుడు సమస్యలు ఓ కొలిక్కి రావడంతో మేకర్స్ మాత్రం ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా, వారం తిరక్కముందే డిసెంబర్ సినిమాను ప్రేక్షకుక ముందుకు తీసుకురావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇది నిజంగా డ్యామేజ్ కంట్రోల్ కు సరైన నిర్ణయం అని చెప్పవచ్చు. నిజానికి లీగల్ ఇష్యూస్ క్లియర్ అయ్యాక, సినిమాను క్రిస్మస్ రేసులో నిలపాలని నిర్మాతలు భావించారట. కానీ అప్పటికి ఇంకా చాలా రోజులు సమయం ఉండటంతో, సినిమాపై ఉన్న క్రేజ్ తగ్గే ప్రమాదం ఉందని డిస్ట్రిబ్యూటర్లు భయపడ్డారు. 'ఆలస్యం అమృతం విషం' అన్నట్లు, ఇప్పటికే పీక్స్ లో ఉన్న అంచనాలను మరో 20 రోజులు మెయింటైన్ చేయడం కష్టమని భావించారు. అందుకే వేడిగా ఉన్నప్పుడే పని కానిచ్చేయాలని ఫిక్స్ అయ్యారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఫైనల్ గా డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు అభిమానుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించింది. డిసెంబర్ 12నే సినిమా కావాలని సోషల్ మీడియాలో వారు చేసిన హడావిడి, ట్రెండింగ్ చూసి నిర్మాతలు వెనక్కి తగ్గక తప్పలేదు. ఫ్యాన్స్ ఎమోషన్ ను, వారి అగ్రెషన్ ను గౌరవించి రిస్క్ అయినా సరే ఏర్పాట్లు చకచకా పూర్తి చేస్తున్నారు. వారం రోజులు ఆలస్యమైనా, ఇది ఇంకా మంచిదే అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే ప్రేక్షకుల దృష్టి ఇంకా ఈ సినిమా మీదే ఉంది. ప్రమోషన్స్ ఊపు ఇంకా తగ్గలేదు. ఇప్పుడు మళ్ళీ కొత్తగా పబ్లిసిటీ మొదలుపెట్టాల్సిన అవసరం లేదు. ఉన్న బజ్ ను అలాగే కంటిన్యూ చేస్తూ థియేటర్లలోకి దిగితే ఓపెనింగ్స్ కు ఢోకా ఉండదు. అయితే వారం రోజులు ఆగడం వల్ల వడ్డీల రూపంలో నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు కొంత నష్టం వాటిల్లడం సహజం. యష్ కు పోటీ తప్పేలా లేదే! ఆ నష్టాన్ని కవర్ చేయాలంటే సినిమాకు ఓపెనింగ్స్ భారీగా రావాలి. ఫ్యాన్స్ పంతం నెగ్గింది కాబట్టి, వారు బాధ్యతగా థియేటర్లకు క్యూ కడతారనడంలో సందేహం లేదు. చివరగా డేట్, టైమ్ అన్నీ బాగానే సెట్ అయ్యాయి కానీ.. అసలు విషయం కంటెంట్ లోనే ఉంది. ఇన్ని మలుపులు తిరిగాక వస్తున్న ఈ సినిమాకు 'పాజిటివ్ టాక్' రావడం చాలా ముఖ్యం. టాక్ గనక ఏమాత్రం తేడా కొట్టినా ఈ కష్టమంతా వృథా అవుతుంది. అదే బొమ్మ అదిరిపోయిందని టాక్ వస్తే మాత్రం, ఈ వారం రోజుల లేట్ ని ఎవరూ గుర్తుపెట్టుకోరు. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల జాతర జరగడం ఖాయం.



# యష్ కు పోటీ తప్పేలా లేదే!

సినీ ఇండస్ట్రీలో రిలీజ్ డేట్ల సమస్య రోజురోజుకీ పెద్దదై పోతుంది. ఇండియన్ సినిమా స్థాయి ప్రపంచవ్యాప్తంగా పెరిగిన నేపథ్యంలో దర్శకనిర్మాతలు ప్రతీ సినిమాను చాలా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దీంతో ఖర్చు ఎక్కువైపోతుంది. ఖర్చు ఎక్కువవడంతో సోలో రిలీజ్ దక్కితే తప్పించి సినిమాలకు మంచి ఓపెనింగ్స్ దక్కడం లేదు. ఈ నేపథ్యంలోనే పెద్ద సినిమాలన్నీ ఎప్పుడూ సోలో రిలీజుల కోసం ప్రయత్నిస్తూ ఉంటాయి. వేరే సినిమాలతో క్లాష్ పెట్టుకుని తమ సినిమాకు వచ్చే ఓపెనింగ్స్ ను తగ్గించుకోవాలని ఏ నిర్మాతా అనుకోరు. అందుకే వీలైనంత వరకు అందరూ పోటీకి చాలా దూరంగానే ఉంటారు. ఇక అసలు విషయానికొస్తే వచ్చే ఏడాది మార్చిలో రెండు భారీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్లాష్ కు సిద్ధమవుతున్నాయి. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ వారం లోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేసిన దురంధర్ అవే యష్ టాక్సిక్, రణ్‌వీర్ సింగ్ దురంధర్2. రీసెంట్ గా రిలీజైన దురంధర్ ఎలాంటి అంచనాల్లేకుండానే వచ్చి వారంలోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేయడంతో ఈ సినిమా సీక్వెల్ కు మంచి డిమాండ్ ఏర్పడింది. పైగా సినిమా క్లైమాక్స్ లో దురంధర్2 నెక్ట్స్ ఇయర్ మార్చి 19న రిలీజ్ కానుందని అఫీషియల్ గా వేశారు. రిలీజ్ కు మరో 100 రోజులే ఉండటంతో నిర్మాతలు కూడా దానికి తగ్గట్టు అన్నివిధాలుగా ఏర్పాట్లు కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ టాక్సిక్ తో దురంధర్2 క్లాష్ అయితే అదే రోజున యష్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీని కొన్ని నెలల కిందటే అనౌన్స్ చేశారు. అయితే మార్చి 19 నుంచి టాక్సిక్ వాయిదా పడుతుందని వార్తలైతే వస్తున్నాయి కానీ మేకర్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన డేట్ కే వస్తామని చాలా కాన్ఫిడెంట్ గా చెప్తున్నారు. అయితే దురంధర్2 ఆ రోజే కావాలని తమ సినిమాను రిలీజ్ చేయడానికి రీజన్ లేకపోలేదు. వాస్తవానికి ఆ రోజున సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లవ్ అండ్ వార్ రిలీజవాలి కానీ అది వాయిదా పడటంతో ఆ డేట్ ను వాడుకోవాలని రణ్‌వీర్ సింగ్ భావిస్తున్నారట. మరి ఇలాంటి పరిస్థితుల్లో మేకర్స్ పోటీకి వెళ్తారా లేక ఎవరో ఒకరు కాంప్రమైజ్ అవుతారా అన్నది చూడాలి.

# కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే..

టాలీవుడ్ లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయనతో సినిమా అంటే గ్లోబల్ ఇమేజ్ గ్యారెంటీ. కానీ ఆ క్రేజ్ వెనుక హీరోలు పడే కష్టం అంతా ఇంతా కాదు. అవుట్ పుట్ కోసం నటీనటులను పిండేస్తారని, పర్ఫెక్షన్ కోసం చుక్కలు చూపిస్తారని రాజమౌళికి ఇండస్ట్రీలో ఒక పేరుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ వంటి హీరోలు కూడా జక్కన్న పెట్టే పని గురించి సరదాగా భయపడుతూనే చెప్పారు. ఇప్పుడు ఆ వంతు సూపర్ స్టార్ మహేష్ బాబుకి వచ్చింది. వారణాసి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ప్రస్తుతం వస్తున్న వార్తలు చూస్తుంటే మహేష్ బాబు వారణాసి సినిమా కోసం తన కెరీర్ లోనే ఎప్పుడూ పడనంత కష్టపడుతున్నట్లు అర్థమవుతోంది. దానికి కారణం సినిమాలో ఉన్న పాత్రలే. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ఈ సినిమాలో మహేష్ బాబు ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. రాముడు, రుద్ర పాత్రలతో పాటు మరో మూడు గెటప్స్ కూడా ఉన్నాయని ఇన్ సైడ్ టాక్. అసలు ఇన్నేళ్ల కెరీర్ లో మహేష్ బాబు ఎప్పుడూ ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 5 పాత్రలు అంటే మాటలు కాదు. ఒక్కో పాత్రకు ఒక్కో బాడీ లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ చూపించాలి. ఒక్క పాత్ర ఉంటేనే వంద టేకులు తీసుకునే రాజమౌళి, ఇప్పుడు 5 పాత్రలంటే మహేష్ ను ఇంకెంత కష్టపెడతారో అని ఫ్యాన్స్ సరదాగా చర్చించుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ముఖ్యంగా ఈ 5 గెటప్స్ కోసం మహేష్ ఫిజికల్ గా కూడా చాలా మారాల్సి వస్తోంది. ఇప్పటికే రుద్ర లుక్ కోసం జుట్టు పెంచి, కండలు పెంచి కొత్తగా తయారయ్యారు. రాముడి ఎపిసోడ్ షూటింగ్ కూడా పూర్తయ్యిందని అంటున్నారు. మిగిలిన పాత్రల కోసం ఇంకెన్ని మేకోవర్లు చేయాలో, ఇంకెంత కసరత్తు చేయాలో ఆ జక్కన్నకే తెలియాలి. మహేష్ బాబుకి ఇది నిజంగా ఒక బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనే చెప్పాలి. అయితే ఆ మాత్రం కష్టం లేకపోతే కిక్ ఉండదు కదా. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ ఇది. ప్రపంచం మొత్తం ఈ సినిమా వైపు చూస్తోంది. అందుకే రాజమౌళి ఎక్కడా రాజీ పడటం లేదు, మహేష్ కూడా దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఐదు గెటప్స్ లో వేరియేషన్స్ చూపించడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. ఏదేమైనా జక్కన్న చేతిలో పడ్డాక ఎంతటి స్టార్ హీరో అయినా కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే. ఆ పని రాక్షసుడు పెడుతున్న ఈ కష్టం రేపు స్క్రీన్ మీద అద్భుతంగా మారుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ 5 అవతారాల వెనుక ఉన్న అసలు మ్యాజిక్ ఏంటో తెలియాలంటే మాత్రం కొన్నాళ్లు ఆగాల్సిందే.



# 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్

కలర్ ఫోటో డైరెక్టర్ .. అదేనండీ దర్శకుడు సందీప్ రాజ్ గురించి అందరికీ తెలిసిందే. ఫస్ట్ మూవీతోనే ఆయన నేషనల్ అవార్డు గెలుచుకున్నారు. ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. మొదట్లో షార్ట్ ఫిల్మ్స్ తీసిన సందీప్ రాజ్.. ఆ తర్వాత కలర్ ఫోటోను రూపొందించారు. ఆ సినిమా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. కరోనా లాక్ డౌన్ కావడంతో ఓటీటీకే పరిమితమైన ఆ మూవీతో సందీప్ రాజ్ టాలీవుడ్ లో మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత గుడ్ లక్ సఖి, ముఖచిత్రం వంటి చిత్రాలకు రైటర్ గా వర్క్ చేశారు. సీతారామంతోపాటు వివిధ సినిమాల్లో నటుడిగా కనిపించారు. ఇప్పుడు మోగ్లీ మూవీని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే దాదాపు ఐదేళ్ల గ్యాప్ తర్వాత దర్శకుడిగా రెండో సినిమా చేస్తున్నారు సందీప్ రాజ్. యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. డిసెంబర్ 12వ తేదీన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రమోషన్స్ చేపట్టి మూవీపై ఆసక్తి రేపారు. కానీ ఇప్పుడు మోగ్లీ రిలీజ్ విషయంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే డిసెంబర్ 12న అఖండ 2: తాండవం సినిమా రానున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మోగ్లీని వాయిదా వేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో డైరెక్టర్ సందీప్ రాజ్ తాజాగా సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. యష్ కు పోటీ తప్పేలా లేదే! "కలర్ ఫోటో, మోగ్లీ సినిమాలకు బహుశా నా బదులుగా మరొక దర్శకుడు తీసుంటే బాగుణ్ణు అని ఇప్పుడు అనిపిస్తుంది. రెండు సినిమాలు తమ వృత్తి కోసం ఏదైనా చేయగల కొంతమంది ఉత్సాహవంతులైన వ్యక్తులచే రూపొందాయి. రెండు చిత్రాల మధ్య కామెన్ పాయింట్స్ ఇవే" అంటూ సందీప్ రాజ్.. సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "1. ప్రతిదీ బాగానే జరుగుతున్నట్లు అనిపించినప్పుడు, వాటి రిలీజ్ ల విషయంలో ఊహించని ఆటంకాలు ఎదురయ్యాయి. 2. రెండోది నేను.. అయితే నేనే దురదృష్టవంతుడినేమో. నేను కూడా అదే బ్యాడ్ లక్ అనే ఫీల్ అవ్వడం ప్రారంభించాను. దర్శకత్వం: సందీప్ రాజ్ అనే టైటిల్ ను వెండి తెరపై చూడాలనే నా కల రోజురోజుకూ కష్టం అవుతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "బహుశా సిల్వర్ స్క్రీన్ నన్ను ద్వేషిస్తుందని అనుకుంటున్నాను. రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, మారుతి, భైరవ సహా మరెందరో డెడికేషన్ ఉన్న వ్యక్తుల హార్డ్ వర్క్ తో మోగ్లీ మూవీని నిర్మించారు. కనీసం వారి కోసమైనా మోగ్లీ మూవీకి అన్ని మంచి జరగాలని నేను నిజంగా ఆశిస్తున్నాను" అంటూ సందీప్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారడంతో.. అనేక మంది నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు.



# కోర్టు క్లియరెన్స్.. డేట్ కూడా ఫిక్స్ అయినట్లే..

కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది.



నందమూరి బాలకృష్ణ అభిమానులు గత కొన్ని రోజులుగా చాలా కన్ఫ్యూజన్ లో ఉన్నారు. తమ అభిమాన హీరో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటే, సరిగ్గా విడుదల సమయంలో కోర్టు కేసులు, వాయిదా వార్తలు వారిని తీవ్ర నిరాశకు గురిచేశాయి. డిసెంబర్ 5న రావాల్సిన సినిమా ఆగిపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆవేదన అంతా ఇంతా కాదు. కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ఎరోస్ సంస్థతో ఉన్న ఆర్థిక వివాదాల కారణంగా సినిమా విడుదలపై సందిగ్ధత నెలకొన్న విషయం తెలిసిందే. అయితే నిన్నటి నుంచి జరుగుతున్న చర్చలు సఫలమయ్యాయి. నిర్మాతలు, ఎరోస్ సంస్థ మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలన్నీ క్లియర్ అయ్యాయి. ఈ విషయాన్ని మద్రాస్ హైకోర్టు పరిగణలోకి తీసుకుని సినిమా విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. దీంతో సినిమాకు ఉన్న అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఇక అసలు విషయానికి వస్తే.. సినిమా కొత్త విడుదల తేదీని లాక్ చేసినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 12న 'అఖండ 2' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకు వచ్చే ఆలోచనలో ఉన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఈరోజు రాత్రి కల్లా వచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ 5 మిస్ అయినా, వారం తిరిగేలోపే 12న వస్తుండటంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ ఎత్తున పెయిడ్ ప్రీమియర్స్ వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. దీని కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తీసుకుని, డిసెంబర్ 11 రాత్రి నుంచే షోలు మొదలుపెట్టే ఆలోచనలో ఉన్నారు. అంటే రిలీజ్ డేట్ కంటే ముందే బాలయ్య జాతర మొదలవ్వబోతోందన్నమాట. అయితే సడన్ గా డేట్ ఫిక్స్ అవ్వడం వల్ల ఓవర్సీస్ మార్కెట్ లో అనుకున్నంత భారీ రిలీజ్ దొరక్కపోవచ్చు. అక్కడ థియేటర్ల అడ్జస్ట్మెంట్ కష్టమవ్వచ్చు. కానీ ఒక్కసారి సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే మాత్రం లెక్కలన్నీ మారిపోతాయి. మార్కెట్ లో మాత్రం బాలయ్య బోయపాటి కాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వల్ల ఓపెనింగ్స్ అదిరిపోవడం ఖాయం. ఆ మాస్ హిస్టీరియా ముందు ఏదీ నిలబడదు. తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బోయపాటి టేకింగ్, బాలయ్య యాక్షన్.. ఈ మూడు గనక మొదటి పార్ట్ లాగే కుదిరితే బాక్సాఫీస్ దగ్గర రాంపేజ్ మామూలుగా ఉండదు. ఇప్పుడు కావాల్సిందల్లా ఒక్కటే.. పాజిటివ్ టాక్. అది గనక వస్తే ఆకాశమే హద్దుగా వసూళ్లు ఉంటాయి. మరి సినిమాకు టాక్ ఎలా ఉంటుందో చూడాలి.

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్.. రీసెంట్ గా ధురంధర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఆ సినిమాకు ఆదిత్య ధర్ దర్శకత్వం వహించగా.. డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదలైంది. చాలా ఏళ్ల తర్వాత బీ టౌన్ లో ఎక్కువ నిడివితో వచ్చిన మూవీగా నిలిచింది. రిలీజ్ కు ముందే సినిమాపై ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.. మిక్స్ డ్ రెస్పాన్స్ అందుకుంది. కొందరు సినీ ప్రియులు బాగుందని చెబుతుండగా.. మరికొందరు ఓకే యావరేజ్ అంటూ రివ్యూస్ ఇస్తున్నారు. కానీ టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లు వస్తున్నాయి. మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు సాధించింది ధురంధర్. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే ఇప్పుడు సినిమా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే క్రిటిక్స్ కు, సపోర్టర్స్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. నిజానికి ధురంధర్ మూవీని కొందరు విమర్శకులు ప్రోపగాండా మూవీ అని చెప్పగా.. మరికొందరు సినీ క్రిటిక్స్ మాత్రం సినిమా బాగుందని, చిత్రాన్ని బాగా తీశారంటూ ఇప్పటికే కొనియాడారు. ఇంకొందరు.. బాలీవుడ్ లో ఓపెన్ కల్చర్ ఎక్కువైందని అభిప్రాయపడ్డారు. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ కామెంట్లు పెడుతున్నారు. విమర్శకులను ట్రోల్ చేస్తున్నారు. విమర్శకులు తమ అభిప్రాయాలను వెనక్కి తీసుకోవాలంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమాను బోల్డ్ ప్రెజెంటేషన్ అంటూ ఓపెన్ గా ధురంధర్ మూవీ సమర్థిస్తున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఇంతలో ఓ క్రిటిక్.. సినిమాపై వేరే విధంగా రివ్యూ ఇచ్చారు. దీంతో యాక్టర్ పరేష్ రావల్.. ఆమెను ప్రాముఖ్యత లేని వ్యక్తి అంటూ కామెంట్ చేశారు. దీంతో పరేష్ – క్రిటిక్ సంభాషణ వైరల్ గా మారడంతో నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు పరేష్ కు మద్దతు ఇస్తుండగా.. మరికొందరు తప్పుపడుతున్నారు. పరేష్ ది తప్పుడు ప్రవర్తన అంటూ పలువురు క్రిటిక్స్ మండిపడుతున్నారు. ఆయన ఇప్పటికే నటించిన కొన్ని సినిమాలు ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. దీంతో ధురంధర్ చుట్టూ మాటల యుద్ధం నడుస్తోంది. మొత్తానికి సోషల్ మీడియాలో ధురంధర్ కేవలం సినిమాగా మాత్రమే కాకుండా ఒక నేషనల్ డిబేట్ గా మారిందని చెప్పాలి. సినిమా వసూళ్ళ పరంగా కాకుండా డిస్కషన్ల పరంగా వార్తల్లో నిలుస్తోంది!

# రణవీర్ 'ధురంధర్'.. ఆ డిస్కషన్ ఏంటి?

